# కథ పేరేమిటి?

"రాధా!"

"మధూ"

"నిన్ను విడిచి ఒక్క క్షణం వుండ లేను రాధా"

"నేను అంతే మధూ!

చీకటి పడుతోంది యింక వెళ్దామా

అప్పుడేనా! యిప్పుడేనా నిన్ను విడచి ఒక్క క్షణం వుండలేనన్నావు చూడు వెన్నెల చూడు ఎంత బాగుందో ఇలా నా కలువల్లోకి చూడు మధూ

పార్కులో అంతా వెళ్ళి పోయారు దూరంగా ఒక రిద్దరు తప్ప. చీకటి పైబడింది ఇంక లే రాధా

ఊహుఁ! మాధూ...

ఏమిటి రాధా వద్దు తప్పు

.........

చంద్రుడు మబ్బుల్లోకి వెళ్ళాడు. పేవ్‌మెంట్ మీద ఎవరో కాలు జారారు పార్కులోనూ అంతే.

★ ★ ★

చూడు రాధా! మన వంశం ఏమిటి మన సాంప్రదాయ మేమిటి? ప్రేమ పెళ్ళిళ్ళు మంచివి కాదు రాధా! నే చెప్పినట్టు విని ఆ కామేశ్వరరావు సంబంధం ఒప్పుకో

లేదు నాన్నా! మాధూని నేను పెళ్ళి చేసుకొంటాను. మా ప్రేమ... (నాకు చిరాకు నవలల్లోని. సినిమాల్లోని డైలాగులు పలికించడం అంతకు మించింది

అయితే సరే! ముందా తన్ని వెంట బెట్టుకురా! జాతకాలూ, గోత్రాలూ, అవీ చూద్దాం సరి పోతే సరి.

"సరిపోక పోయినా చేసుకుంటా! యిప్పుడే తీసుకొస్తా" రాధ వెళ్ళింది.

★ ★ ★

నీ పేరేమి టన్నావ్?

మాధవరావ్

ఎక్కడుండే వారు మీరు యిది వరకు

విశాఖపట్నం

మీ నాన్నగారి పేరు,

వెంకటాచలం.

యింటిపేరు

గుడిసె

ఏమిటీ మీ యింటి పేరేనే? మీ తాతగారి పేరేమిటి

శేషాచలంగారు

హరి! హరి! యిన్నాళ్ళు తెలిసింది కాదే — మా తాతగారి తమ్ముడే శేషాచలం వెంకటాచలం నా తమ్ముడే

శేషాచలం అన్నగారితో దెబ్బలాడి చాలేళ్ళ క్రితం దూరంగా వెళ్ళి పోయాడు. అప్పట్నుంచీ సమాచారాలే తెలీదు?

మధూ బుర్ర భూమి అయింది,

భూమి గుండ్రముగా తిరురును

నిజంగానా?

నిజమేనోయ్!

......

రాధా యిదిగో నీకు అన్నయ్య మాధూ

రాధ వచ్చింది తల్ల క్రిందుగా

★ ★ ★

రచయిత రాయడం ఆపేశాడు. అదేం ముగించవేం పాఠకుడు అడి అడిగాడు.

ఏంచెయ్య మంటావ్,

ఏ ముంది మామూలే

అన్నయ్యా' అంది రాధ

చెల్లాయి అన్నాడు మధు

అన్నాడు పాఠకుడు

నాకు నచ్చదు, అన్నాడు రచయిత

ఏడిశావ్! నీ ముందు వాళ్ళంతా అలాగే రాశారు, మేమూ అలాగే చదివాం? యింకేం చేస్తావ్ మరి. లేక పోతే యిద్దర్ని కలిపి బావిలో తోసి దుఃఖాంతం చెయ్యి

అదీ యిష్టం లేదు.

యిది మరీ బావుంది లేకపోతే ఏం చేస్తావ్? కథలు రాయడం మానెయ్యి

★ ★ ★

ఏమిట్రా అలా తెల్ల మొహాలేశారు

రాధా, మధూ తెల్ల మొహాంలో చైతన్యం పులుముకొని తలలొంచుకున్నారు.

చూడరా మాధూ! నీ చెల్లాయికి మంచి సంబంధం తెచ్చాను. కామేశ్వరావ్ అని.........

లాభం లేదు బాబాయ్ చెల్లాయికి నెలలు

అంఁ గుండె పేలిందాయనకి.

ఏం చెయ్యాలి? బుర్ర పీక్కుని పచార్లు చేసాడు.

[తరువాయి 17వ పుటలో]

# నేనెందుకు వ్రాస్తున్నాను

(1వ పుట నుండి)

యలో దొప్పి గుర్తుకువస్తూనే వుంటుంది అప్పుడే సుఖంపట్ల నిర్లక్షత యేర్పడుతోంది.

ఇదే నా పాతజీవిత వృత్తాంతం నాలో, నా బాధలు వేదనలు ఎక్కువవుతున్నాకొద్దీ నాకు తెలియకనే, నా బాధల అభివృద్ధిలా నాలో కవిత్వమను వృక్షం చిగురులు వేయసాగింది

ఆనాటినుండి నేను కథలు ఎకువ వ్రాయసాగాను. ఎన్నో పత్రిక వాళ్ళు ఆహ్వానాలు పంపారు కథలు పంపమని తప్పకుండ మీరుపైకివస్తారు. ఇప్పుడు (అంటే నా బాధలు నాలో స్థిరంగా నాటుకు పోయిన తర్వాత) మీ కథల్లో టెక్నిక్ బాగావుందండి! కథకి కాళ్ళువున్నాయ్ కాళ్ళున్నకథ కథమాత్రం నడుస్తుంది. ఇంకా మీ కథలో మరెన్నో చెప్పాల్సిన విశేషాలున్నవి" అని ఎందరో పేరుబడిన రచయితలు, పాఠకులు, నాకు వుత్తరాలు వ్రాస్తున్నారు. యిప్పటికీ...

ఒక్కొక్కప్పుడు నా బుర్రలో నే నెలా రచయిత నయ్యానని' కొచ్చిన్ మార్కు యేర్పడుతున్నప్పుడల్లా, నా పాతజీవితం నాకు గుర్తువొస్తుంటుంది.

పాఠకులకు చిన్నమనవి :

ఈ కథ రాసిన రచయితను దూషించ గలస్తే దూషించండి. పర్లేదు. కానీ, ఖరీదు కట్టి రెండువేల రూ॥ యివ్వాల్సిందన్న కిన్నబిడ్డమాత్రం నేనని భావించండి. అనుక్షణం నన్ను ఆ జ్ఞాపకాలు యింకా తి టున్నాయి. అందుకే కథలువ్రాస్తూ బాధగా జీవిస్తూ వు న్నాను...

అయిపోయింది

జాతి జాగృతికి
జీవన సాఫల్యానికి
ఉజ్జీవన
(మానవాభ్యుదయ పరమైన)
మాసపత్రిక
చదవండి, చదివించండి
సంవత్సరచందా : రు 10 లు
విడిపత్రిక ఒక రూపాయి
వివరములకు :
ఉజ్జీవన, 79 మెహిదీపట్నం
హైదరాబాదు-28

# త్రిదశలు

—తేల్ కర్ శంకరరావు

సూరీడు కను విప్పాడు
పక్షులు కిలకిలలు పాడ్తున్నాయ్
ఆలమంద లాయనకు ధు వ మిస్తు
న్నాయ్
అలకాపర్లు వంది మాగధులయ్యారు

సూరీడు కనుతెర్ర జేసాడు
పచ్చని పైర్లు గులాముల్లా సలా
ములు చేస్తున్నాయ్
జీవాలు నీట్కై తహ తహ
లాడ్తున్నాయ్
పశులు గూండ్లలో ఒదిగి కూర్చు
న్నాయ్

సూరీడు కన్ను మూసాడు
సంధ్య కన్నీరు మున్నీరు లయ్యాయి
ఏడ్చి ఏడ్చి అకాశ మెట్టు బారింది
ప్రకృతి స్తబ్ధమై పోయింది.

# కథ పేరేమిటి?

(4వ పుట నుండి)

ఎవ్వరి, ద్వారారా యీడియట్-అరిచినట్...

అ ఇడియట్ ను నేనే బాపిగా మధు.

...కొన్నాళ్ళకు యిద్దరికి పెళ్ళయింది.

అన్నా చెల్లినంబంధం గప్ చిప్ గా పెళ్ళినంబంధం అయింది అబ్బాయి పుట్టాడు.

★ ★ ★

యిదీ ముగింపు - రచయిత వాణి

కొత్తదనం అర్థం కాక ఏ య్! వోయ్! హాయ్! పాఠకుడు గంగ వెర్రు లెత్తాడు. యిదేంటి యిదేంటి గంతులేశాడు.

రచయిత అన్నాడు...

పార్కు-సంఘటన ఏం చేద్దాం మరి అదింతే లేకుంటే చెప్పు ఏ సంఘటనకీ నష్టం వాటిల్లకుండా ఔచిత్యంగల ముగింపేం చేద్దాం!

22-4-72

కథపేరు.........................

నిర్ణయించిన వారి పేరు.........

చిరునామా .....................

